కేటీపీపీలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

గణపురం, ఆగస్టు 19 : మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో సోమవారం 500 మెగావాట్ల ప్లాంట్‌లో బాయిలర్ ట్యూబ్ లీకేజీతో వి ద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. మరమ్మతులు చేపట్టి విద్యుత్తు ఉత్పత్తి పునరుద్ధరించేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మేనేజర్‌ను సన్మానిస్తున్న చైర్మన్ అశోక్

డీసీసీబీ బ్రాంచి మేనేజర్‌గా నరేందర్

ఏటూరునాగారం, ఆగస్టు 19 : డీసీసీబీ బ్రాంచి మేనేజర్‌గా సోమవారం నరేందర్ బాధ్యతలు స్వీకరించారు. నల్లబెల్లి నుంచి ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ మేనేజర్‌గా పనిచేసున్న సంపత్‌కుమార్ చేర్యాలకు బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించినరేందర్‌ను పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు. బ్యాంకు అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో గౌరమ్మ పాల్గొన్నారు.

ములుగు మెడికల్ కాలేజీ భవనం సిద్ధం

- తుది దశకు చేరిన నిర్మాణ పనులు
- ల్యాబ్‌లో పరిశోధన సామగ్రి
- 50సీట్లతో తరగతుల ప్రారంభానికి సన్నాహాలు

మెడికల్ కాలేజీ భవన సముదాయాలు

ల్యాబ్‌లలో ఏర్పాటు చేసిన సామగ్రి

ములుగు, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ) : ములుగులో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవన నిర్మాణం తుది దశకు చేరింది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా ములుగు జిల్లాకు సైతం కళాశాలను మంజూరు చేసింది. అదే సమయంలో అనుబంధంగా దవాఖానతో పాటు బోధనకు అవసరమయ్యే భవనాలను సైతం మంజూరు చేసింది. ప్రస్తుతం నిర్మాణ పనులు తుది దశకు చేరి మెడికల్ కాలే జీ భవనం సిద్ధమైంది. ఇప్పటికే ములుగు మెడికల్ కాలేజీకి జాతీయ వైద్య మండలి నుంచి ఈ విద్యా సంవత్సరంలో 50సీట్ల ప్రవేశాలకు అనుమతి లభించింది. దీంతో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు కలెక్టర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పనులు పూర్తి కావచ్చాయి. ప్రస్తుతం తుది దశ పనులు కొనసాగుతున్నాయి.

కాలేజీకి చేరుకున్న పరికరాలు ..

కళాశాలకు అవసరమయ్యే వైద్య పరికరాలతో పాటు విద్యా సామగ్రి మొత్తం క్రమక్రమంగా కళాశాలకు చేరుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ వైద్య మండలి అధికారుల సూచనల మేరకు మెడికల్ కాలేజీకి కావాల్సిన అన్ని మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకొస్తున్నది. అన్ని విభాగాల ల్యాబ్‌లను ఏర్పాటు చేసి పరికరాలను బిగిస్తున్నారు. భవనంలో ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు పూర్తి కావచ్చి ఎలక్ట్రిక్ పనులు కొనసాగుతున్నాయి. ల్యాబ్‌ల లో విద్యార్థులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తరగతి గదులు, ఓపీ చాంబర్లను, మందులు, రిసెప్షన్ కౌంటర్లను అధికారులు సిద్ధం చేశారు. వార్డుల్లో ఏర్పాటు చేసేందుకు బెడ్‌లతో పాటు మ్యాట్రస్‌లను తెప్పించారు. అత్యవసర సమయాల్లో అందించేందుకు ఆక్సిజన్ పైప్‌లైన్ పనులు కూడా శరవేగంగా కొనసాగుతున్నాయి.

మెరుగు పడనున్న వైద్య సేవలు

నిధులకు వెనుకాడకుండా ప్రభుత్వం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తుండటంతో ములుగు ప్రజలకు వైద్య సేవలు అందనున్నాయి. కాలేజీ ప్రారంభమైతే సుమారు 100మంది వరకు వివిధ విభాగాలకు చెందిన వైద్యులు అందుబాటులో ఉండనున్నారు. అనుబంధ దావాఖానలో 300 బెడ్‌లతో కూడిన ఏర్పాట్లు చేయడంతో వైద్య సేవలకు కొరత లేకుండా ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే బదిలీలు, నియామాకాల ద్వారా వైద్యులతో పాటు సిబ్బందిని నియమించడంతో వారంతా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో సేవలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 50 సీట్లకు ప్రవేశాలు లభించి తరగతులు ప్రారంభమైతే రోగుల తాకిడి కూడా మరింత పెరగనున్నది. జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ప్రజలకు సైతం వైద్య సేవలు అందనున్నాయి.

కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ పైప్‌లైన్

కృష్ణకాలనీ: కేటీఆర్‌కు రాఖీ కడుతున్న గండ్ర జ్యోతి

కేటీఆర్‌కు రాఖీ కడుతున్న టీఆర్ఎస్ మహిళా నాయకురాలు స్వప్న

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి రాఖీ కడుతున్న టీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షురాలు తిరుపతమ్మ

ఘనంగా రాఖీ

- ములుగ, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- సంబురంగా జరుపుకున్న ప్రజలు

కేటీఆర్‌కు రాఖీ కడుతున్న ములుగు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

ములుగు, ఆగస్టు19 (నమస్తే తెలంగాణ)/ కృష్ణకాలనీ/ భూపాలపల్లి రూరల్/ మహదేవపూర్ (కాటారం) : ములుగు, జయశంకర్ భూపాలప ల్లి జిల్లాల్లో సోమవారం రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆడపడుచులు వారి సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఆడపడుచులు పుట్టింట్లకు పెద్ద సంఖ్యలో రావడంతో గ్రామాల్లో సందడి నెలకొన్నది. సోదరులు కూడా తోబుట్టువుల ఆశీస్సులు తీసుకొని తోచిన విధంగా కానుకలను అందించి సంతోషం వ్యక్తం చేశారు. దీంతో ఇండ్లలో పండుగ సందడి నెలకొన్నది. కాగా, రాఖీ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ నందినగర్ లోని కేటీఆర్ నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, భూపాల పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని జడ్పీ మాజీ చైర్‌పర్సన్లు గండ్ర జ్యోతి, జక్కు శ్రీహర్షిణి, బడే నాగజ్యోతి పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షురాలు మాదాసు తిరుపతమ్మ, మహిళా నాయకులు వాసాల స్వప్న, బోడ పద్మ మర్యాదపూర్వకంగా కలిసి రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళలు గండ్ర సత్యనారాయణరావుకు రాఖీలు కట్టారు. కాటారం మండలకేంద్రంలో మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్‌కు బీఆర్ఎస్ మాజీ మహిళా అధ్యక్షురాలు అన్నమనేని అరుణ, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్‌కు మహదేవపూర్ మాజీ ఎంపీపీ బన్సోడ రాణీబాయి రాఖీ కట్టి ఆత్మీయతను చాటారు.

భూపాలపల్లి రూరల్: ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కు రాఖీలు కడుతున్న మహిళలు

మహదేవపూర్ : మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్‌కు రాఖీ కడుతున్న బీఆర్ఎస్ మాజీ మహిళా అధ్యక్షురాలు అరుణ

రోడ్డుపై పడిన గుంతలను పూడ్చుతున్న ఎస్సై తాజుద్దిన్

జాతీయ రహదారి గోతులు పూడ్పించిన ఎస్సై

ఏటూరునాగారం, ఆగస్టు 19 : ఏటూరునాగారం-చిన్నబోయినపల్లి జాతీయ రహదారిపై పలు చోట్ల పడిన గోతులను ఎస్సై తాజుద్దీన్ సోమవారం పూడ్పించారు. రాత్రి వేళల్లో వాహనదారులు గుంతలను గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. జాతీయ రహదారి శాఖ అధికారులు చేపట్టాల్సిన పనులు తరచూ ఎస్సై తాజుద్దీన్ చేపట్టడంపై స్థానికులు ప్రశంసిస్తున్నారు.

దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, ఆగస్టు 19 : అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయొద్ద న్నారు. ఆయా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారాలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు.

గొప్ప పండుగ రక్షాబంధన్

అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్లు అత్యంత ప్రేమానురాగాలతో జరుకునే గొప్ప పండుగ రక్షాబంధన్ అని కలెక్టర్ దివాకర అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల సదనం బాలలతో ప్రత్యేక రక్షాబందన్ కార్యక్రమాన్ని చేపట్టగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ మేరకు చిన్నారులు కలెక్టర్, ఇతర అధికారులకు రాఖీలు కట్టారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని చిన్నారులను కలెక్టర్ ఆశీర్వదించారు.

దరఖాస్తుల స్వీకరణకు శిబిరాలు

దివ్యాంగులకు ఉపకరణాల దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 21, 22, 23 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు కలెక్టర్ దివాకర తెలిపా రు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 21న బండారుపల్లి రోడ్డులోని గిరిజన భవన్, 22న పస్రా పంచాయతీ కార్యాలయం, 23న ఏటూరునాగారం గిరిజన భవన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు చెప్పారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేకాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి మూడు శిబిరాలను సమన్వయం చేసుకొని అధిక సంఖ్యలో దివ్యాంగులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశాల్లో డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, డీసీవో సర్దార్‌సింగ్, ఎస్పీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీడబ్ల్యూవో స్వర్ణలతా లెనినా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదిస్తున్న కలెక్టర్ దివాకర

మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం/ రేగొండ/ భూపాలపల్లి రూరల్, ఆగస్టు 19 : మంత్రు లు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి సీతక్క ఇతర ముఖ్య నేతలు మంగళవారం జిల్లాల్లో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రేగొండ మండలం కోటంచ, తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలు, బుగులోని జాతర, గణపురం మండల కేంద్రంలోని ఘనపసముద్రం చెరువు కట్ట, గణపేశ్వరాలయం కోటగుళ్లు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్ల చెప్పారు. పాండవుల గుట్ట పైనుంచి బుగులోని వేంకటేశ్వర స్వామి గుట్టకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అలాగే గణపసముద్రం చెరువు కట్ట, కోటగుళ్లు ఇతర అభివృద్ధి పనులు చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, గణపురం తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీవో భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, నాయకులు మోటపోతుల శివశంకర్‌గౌడ్, నారగాని దేవేందర్‌గౌడ్, చోటే మియా, వడ్లకొండ నారాయణగౌడ్, డీఎస్పీ సంపత్‌రావు, నా యకులు ఇప్పకాలయల నర్సయ్య, కిష్టయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 19 : ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాలలో పనిచేస్తు న్న ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు ఆగస్టు 24 వరకు ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయ ఆ వార్డులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

గోరికొత్తపల్లి ఏవోగా సారయ్య

రేగొండ, ఆగస్టు 19 : నూతనంగా ఏర్పాడిన గోరికొత్తపల్లి మం డల వ్యవసాయ అధికారిగా జీ సారయ్య బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల బదిలీల్లో భాగంగా సారయ్య గోరికొత్తపల్లికి బదిలీ కాగా, సోమవారం ఏవోగా బాధ్యతలు తీసుకొని ఇక నుంచి చిన్నకోడపాక రైతువేదిక నుంచి నూతన మండల రైతులకు సేవలను అందించనున్నట్లు తెలిపారు.

విధులను బహిష్కరించిన న్యాయవాదులు

ములుగురూరల్, ఆగస్టు 19 : ములుగు కోర్టులో విధులు నిర్వర్తి స్తున్న న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోషియేషన్ అధ్యక్షుడు వినయ్‌కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సంతోష్ అనే న్యాయవాధిపై దాడి చేసిన పోలీసులపై కేసు నమోదు చేయడం కాదని, వారిని స స్పెండ్ చేసి, సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సునిల్, నర్సిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, చంద్రయ్య, భిక్షపతి, రవీందర్, సారంగపాణి, చిరంజీవి, ప్రతాప్, అశోక్, రాజేందర్, విజయ్‌కుమార్, మానసూర్‌అలీ, ప్రణయ్, సుంజీవ, మహిళా న్యాయవాదులు అర్చన, నవత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

కృష్ణ కాలనీ: లూయిస్ జాకస్ మండే డాగూరే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

మహదేవపూర్: లూయిస్ డాగురే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఫొటో గ్రాఫర్లు

టేకుమట్ల: ఫొటోగ్రఫీ దినోత్సవం పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు

కృష్ణ కాలనీ/టేకుమట/మహదేవపూర్, ఆగస్టు 19 : మహదేవపూర్ మండలకేంద్రంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర వీడియో, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో గ్రఫీ పితామవుడు లూయిస్ డాగురే చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రో గులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంటా చంద్రశేఖర్, ఫొటో గ్రాఫర్ యూనియన్ మండలాధ్యక్షుడు రాజేశ్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల పెద్ద నర్సింహాస్వామి, కోశాధికారి నర్సింహాస్వామి, గౌరవాధ్యక్షుడు లింగయ్య గౌడ్, సంతోశ్, సమ్మయ్య, జయంత్, సుధాకర్ పాల్గొన్నారు. టేకుమట్ల మండలంలోని ఫొటో, వీడి యో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రపంచ ఫొ టోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు సదానందం, ప్రధానకార్యదర్శి దేవేందర్, కోశాధికారి నరేశ్, తిరుపతి, రఘోతం రెడ్డి, లింగమూర్తి, వెంకటేశ్, సతీశ్, మహేశ్, సురేందర్ పాల్గొన్నారు. జయశంకర్ భూ పాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ సెంటర్‌లో కాకతీయ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు, కెమెరా సృష్టికర్త లూయిస్ జాకస్ మండే డాగూరే జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా కేం ద్రంలోని ఫోటో, వీడియో గ్రాఫర్లు లూయిస్ జాకస్ మండే డాగూరే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ రఫీ, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజు, మండల ప్ర ధాన కార్యదర్శి సతీశ్, కోశాధికారి మహేందర్, సీనియర్ ఫొటో గ్రాఫర్లు బాలకిషన్, రవీందర్, శ్రీనివాస్, సదానందం, ప్రసాద్, మోహన్, కిశోర్, మల్లేశ్, మధుసూదన్ గౌడ్, శ్రీనివాస్, పూర్ణచెందర్, ఇమ్రాన్, సురేందర్, మోహన్, శివ, జలీల్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా శ్రవణ్

మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా అవార్డు తీసుకుంటున్న శ్రవణ్

వెంకటాపూర్, ఆగస్టు 19 : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సమాచార, పౌరసంబంధాల శాఖ నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గృహజ్యోతి విభాగంలో మండలంలోని పాలంపేట గ్రామానికి చెందిన తడండ్ల శ్రవణ్ ప్రథమ బహుమతిని పొందారు. హైదరాబాద్‌లోని గ్రీన్‌పార్కు హోటల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మీడియా కాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఐఅండ్‌పీఆర్ కమిషనర్ హనమంతరావు సోమవారం ఆయనకు బహుమతితో పాటు, రూ.20 వేల నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. కాగా, ఈ పోటీలకు 1,500పైగా ఫొటోలు రాగా శ్రవణ్‌కు మొదటి బహుమతి రావడంపై తోటి ఫొటోగ్రాఫర్‌లు, అధికారులు అభినందనలు తెలిపారు.

మండలంలో సీసీ కెమెరాల పునరుద్ధరణ

సీసీ కెమెరాలను పునరుద్ధరిస్తున్న సిబ్బంది

మహదేవపూర్, ఆగస్టు 19 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వర్షం, కోతుల కారణంగా మూలన పడ్డాయి. సోమవారం ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిరుపయోగంగా మారిన సీసీ కెమెరాలను మరమ్మతు చేయించి పునరుద్ధరణ చేసి, వినియోగంలోకి తీసుకొచ్చారు. సీసీ కెమెరాలో పటిష్ట నిఘా ఉంటుందని, నేరస్తులను గు ర్తించడం సులభతరమవుతోందని ఎస్సై తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

వాజేడు, ఆగస్టు 19 : అపరచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మండలంలోని తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన కృష్ణాపురం గ్రామంలో సోమవారం సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి ఆయన కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ యువకులు గంజాయికి బానిస కావొద్దని, గుడుంబా ఎవరూ తయారు చేయొద్దని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, తప్పకుండా పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సి/39 బెటాలియన్ కమాండెంట్ సతీశ్, వెంకటాపురం సీఐ బండారుకుమార్, పేరూరు, వాజేడు ఎస్సైలు గుర్రం కృష్ణప్రసాద్, రుద్రరాపు హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపురంలో కార్డెన్ సెర్చ్‌లో పాల్గొన్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 19 : మండలంలోని కొండాపురం, సూరవీడు, సూరవీడుకాలనీ, విజయపురకాలనీ, ఎదిరయాకన్నగూడెం, ఒంటచింతలగూడెం గ్రామాల్లో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా అవసరాల దృష్ట్యా కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఆయా గ్రామస్తుల సహకారంతో కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో మిగతా గ్రామాల్లో సైతం కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్న పోలీసులు